# అబద్ధపు అపోస్తులుడు, కొనసాగింపు

## వర్తమానికుడైన జూ॥ జాక్సన్ యొక్క భిన్న బోధనలును గూర్చి మోసపోవద్దు.

అపోస్తలుడు మరియు **పాస్టర్ రేమండ్ జాక్సన్** గారు వర్తమాన విశ్వాసుల ద్వారా ఒక పెద్ద (Elder)గా పరిగణింపబడ్డాడు మరియు ఇతడు జూనియర్ జాక్సన్‌గా ప్రసిద్ధి చెందాడు. ఇతడు ది కంటెండర్ (The Contender) అను పత్రికను నడిపేవాడు. ఈయన తన యొక్క కలల ద్వారా గొప్ప పేరు ప్రసిద్ధులు పొందాడు మరియు ప్రవక్త ద్వారా కలలు కనువాడుగా మెచ్చుకొనబడ్డాడు మరియు ప్రవక్త ఈయన యొక్క కొన్ని కలలకు కూడా భావము చెప్పాడు.

అయితే దేవుని ప్రవక్త మృతి చెందిన తరువాత ఈయన తన యొక్క కలలను మరలా అనువదించాడు కానీ గమనించండి దేవుని ప్రవక్త వాటికి ఆయన జీవించి ఉండగానే అనువాదం చెప్పాడు. (ఇతడు కలలు కనువాడే గానీ కలలుకు భావము చెప్పేవాడు అని ప్రవక్త ఎన్నడునూ చెప్పలేదు) ఇతడు మిగతా కలలును కూడా కనియున్నాడు మరియు వాటికి ఆయనే అనువాదము కూడా చేసుకొన్నాడు.

జాక్సన్ గారికి ఏడవ ముద్ర మరియు ఏడు ఉరుములను గూర్చి తన స్వంత కార్యక్రమము మరియు తన స్వంత బోధ మరియు అనువాదములున్నవి.

దేవుడు ఆయనకి గొప్ప అపోస్తలిక పరిచర్యను చేయమని గురుతర బాధ్యతను అప్పగించాడని చెప్పుకొనుచున్న ఇతడు తన యొక్క ఏడవ ముద్ర మరియు ఏడు ఉరుముల యొక్క కార్యక్రమాన్ని ఎంతో తప్పుగా స్థాపించాడు.

ఇతడు కూడా సింగపూర్‌లో నున్న "రిఛార్డ్ గాన్" వలె ఏడుగురు మనుష్యులే ఏడు ఉరుములు అని నమ్ముచున్నాడు. వీరిద్దరి యొక్క భిన్నమైన బోధనలు కూడా కొన్ని రకాలైన మినహాయింపులతో ఒకే స్వభావమును కలిగియున్నవి.

జూనియర్ జాక్సన్ అను ఇతడు మన యొక్క మోషే అయిన విలియం బ్రానహాం గారి తరువాత వర్తమానాన్ని కొనసాగించుటకు వచ్చిన యెహోషువ Joshua గా తనను తాను ప్రకటించుకున్నాడు అంతే గాక అన్యజనులకు ఐదు రకాలైన పరిచర్య చేయుటకు మరియు అన్యజనుల సంఘమునకు ఒక ముఖ్య అపొస్తలుడుగా కూడా ప్రకటించుకున్నాడు.

ఈయన ఒక క్రొత్త కలను ఉపయోగించుకొన్నాడు మరియు ఆ కలలో కొంత భాగమును ఇతడే స్వయముగా అనువదించుకున్నాడు అయితే దేవుని ప్రవక్త దానికి ఎన్నడునూ అనువాదము చెప్పలేదు. జాక్సన్ గారు తాను అనువదించుకున్న కల భావమేమనగా కలలోనున్న ఇతని యొక్క గుర్రము వాక్యము యొక్క శక్తికి మాదిరిగా ఉన్నదంట, ఇతనికి లేఖనములనుబయలుపరిచే అధికారమున్నదంట మరియు ఆ గుర్రము ఇతని యొక్క అపొస్తలిక పరిచర్యను సూచిస్తున్నదంట.

అయితే గమనించండి, జాక్సన్ గారి యొక్క తెల్లని గుఱ్రపు కలను గూర్చి బాగా పరిశీలించు ఎవరైననూ ఒక విషయమును అర్థము చేసుకొనగలరు అదేమనగా **ప్రవక్త ఆ విధముగా ఆ కలను గూర్చి భావమును ఎన్నడునూ చెప్పలేదు గానీ జాక్సన్ మాత్రము అలా ప్రదర్శించుకొనుచున్నాడు**. గమనించండి, జాక్సన్ గారికి వచ్చిన కలను దేవుని ప్రవక్త ముందుగానే దర్శనములో చూచియున్నాడు మరియు ప్రవక్త ఆ కలకు కొంత అనువాదము కూడా చెప్పాడు అయితే జాక్సన్ గారు చెప్పుకొనుచున్న అనువాదమును మాత్రము దేవుని ప్రవక్త ఎన్నడునూ చెప్పలేదు.

కావున ఇప్పుడు మనము ఒక నిర్ణయానికి వద్దాం అదేమనగా దేవుని ప్రవక్త ఒప్పు జూనియర్ జాక్సన్ తప్పు. ఆ కలలో రెండు తెల్లని గుఱ్రములన్నవి అయితే మొదట పెద్ద గుఱ్రమును ప్రవక్త స్వారీ చేయుచున్నాడు మరియు చిన్న గుఱ్రము మీద జాక్సన్ స్వారీ చేయుచున్నాడు.

ప్రవక్త తన గుఱ్రము ద్వారా నేరుగా సూర్యునిలోనికి స్వారీ చేసుకుంటూ వెళ్ళిపోయాడు **అయితే జాక్సన్ తన గుర్రముతో సూర్యునిలోనికి తాను కూడా వెళ్ళుటకు ప్రయత్నించాడు గానీ లోనికి వెళ్ళలేక భూమి మీదకే తిరిగి వచ్చేశాడు.** పిమ్మట ఆయన వేరొక కలను కలిగియున్నాడు మరియు ఆ కలను అతడు తన స్వంత అనువాదము చేసుకున్నాడు మరియు ఆ కలలో ప్రవక్త ఈయనకు ఒక మెయిల్ పంపిస్తూ బోధకునిగా ఉండుటకు లైసెన్స్ ఇచ్చాడంట. అయితే ఇతడు ఆ కలను గూర్చి తన స్వంత అనువాదమును చెప్పుకున్నాడు గానీ ప్రవక్త ఆ కలను గూర్చి మౌనముగానే ఉండి ఎటువంటి అనువాదమును చెప్పలేదు.

దేవుని ప్రవక్త జూనియర్ జాక్సన్ గారికి మంచి గానీ చెడు గానీ ఏ విధమైన పనిని కూడా చేయమని చెప్పలేదు ప్రవక్త అతనికి ఎందుకు ఆ విషయమును చెప్పలేదు? చెప్పలేదు సరికదా **జాక్సన్ నీవు వాక్యముతో నిలిచి ఉండు అని హెచ్చరించాడు.** ఎందుకని? ఆయన యొక్క భిన్నమైన బోధనలను చూచినపుడు ప్రవక్త ఎందుకు అతనితో ఆలాగు చెప్పెనో మనము గ్రహించగలము.

మరియొక కలను ఇతడు అనువదించాడు దానిలో ప్రవక్త ఇతనిని ప్రవక్త కొరకు వెళ్ళి మాట్లాడవలసినదిగా ప్రవక్త ఇతనికి చెప్పినట్లుగా ఇతను ఆ కలను సొంతగా అనువదించుకున్నాడు. ఈ విషయమును ప్రవక్త రెండు సార్లు పునరుద్ఘాటించారు అయితే జాక్సన్ ప్రవక్త మాటలను మొద్దుగా తృణీకరించి పెడచెవిని పెట్టాడు. మరియు తిరిగి ప్రవక్తకే సమాధానం చెప్తూ "వీటిని "నేను బోధించగలను అని చెప్పాడు (ఆయన యొక్క స్వంత ఏడు వర్తమానాలను సూచిస్తూ ) ప్రవక్త అతనికి సంఘ క్రమమును గూర్చి బోధించమని అనుమతినిచ్చాడు.

జాక్సన్ యొక్క ఏడవ ముద్ర /ఏడు ఉరుములు యొక్క కార్యక్రమము ఆయన యొక్క ఏడు సందేశముల మీద ఆధారపడి స్థాపించాడు. ఇతడు తన కార్యక్రమమును చాలా సంవత్సరాలు ప్రచారము చేస్తూ ఏ ఒక్కడూ కూడా తన యొక్క ప్రత్యక్షతలను సవాలు చేయలేడని గర్వించాడు అయితే (E.O.D.H) సేవకులు అనగా (Exposition of Damanble Heresies ) (నాశనకరమైన భిన్నబోధనల యొక్క బయలుపాటు) యొక్క సేవకులు ఈ అంత్యకాల వర్తమానము మరియు వ్రాయబడిన దేవుని వాక్యముతో అతి ధైర్యముగా ఈ సవాలును Challange ను తీసుకొనియున్నాము.

ఇతని యొక్క ఏజెంట్ అయిన ఆమోసు **సేగన్ఒమొబొరియెవొ** (OMOBORIOWO) ఆఫ్రికాలోని లాగోస్, నైజీరియా నుండి.... ఇతడు జూనియర్ జాక్సన్ యొక్క భిన్నమైన బోధనలను మరియు తప్పుడు సిద్ధాంతములను సంపూర్తిగా మద్దతునిచ్చుచున్నాడు. ఒమొబొరియెవొ అను ఇతడు ఒక మనిషికున్న పలుకబడిని బట్టి అతనికి

మద్దతునిచ్చుచున్నాడు గానీ దేవుని వాక్యమును ఆధారము చేసికొనుట లేదు. అలా కానిచో ఇతడు వేరే సాక్ష్యమును కలిగి ఉండెడివాడు.

ఇతని యొక్క పరిచర్య అనగా జాక్సన్ గారి యొక్క పరిచర్య, పొలములోనున్న మిగతా నయవంచకులు అనుకరించువారు మరియు వారి యొక్క కార్యక్రమము ఏడవ ముద్ర/ ఏడు ఉరుములు విషయములో ఏలాగయితే ఉన్నతమైన స్థాయికి చేరినదో అలాగే ఇతని పరిచర్యనూ చేరినది, అయితే ఇతనికి ప్రవక్తతో గల సాన్నిహిత్యమును బట్టి ప్రవక్త యొక్క పేరును వాడుకుంటూ విలువను సంపాదించుకున్నారు. అయితే ఏడు ఉరుములను గూర్చి ఈయన యొక్క స్వంత కార్యక్రమము దేవుని యొక్క నిజ కార్యక్రమమునకు సరిపోవుట లేదు. కావు ఇతని యొక్క బోధ దేవుని నుండి వచ్చినది కాదు.

దేవుని యొక్క కార్యక్రమమునకు విరుద్ధముగా వచ్చు ఏ విధమైన కార్యక్రమమైననూ అది క్రీస్తు విరోధి నుండి వచ్చినదే. అయితే అపొస్తలుడుగా, కలలు కనువాడుగా మరియు పెద్దగా చెప్పుకొనుచున్న ఈయన గారికి మేము గౌరవముగా చెప్పుచున్నదేమనగా మేము సత్యము కొరకు నిలవబడవలసియున్నది గదా. కావున మా బయలు పాటు నుండి ఇతనిని కూడా మేము మినహాయించుట లేదు అయితే గతములో ఈయన గూర్చిన సరియైన సమాచారము మాకు లేకపోవుట చేత ఇతనిని గతములో బయలుపరచలేకపోయాము. సహో॥ బ్రానహాం గారు చెప్పినదేమనగా ఉరుములు సరిగ్గా దేవుని వాక్యమునకు సరిపోవలసియున్నవి.

ఇప్పుడు మేము మా యొక్క (E.O.D.H) పుస్తకము నెంబర్ 12లో జూనియర్ జాక్సన్ గారి యొక్క భిన్నమైన బోధనలను ఈ క్రింది పేజీలలో వివరించి బయలుపరచబోవుచున్నాము కావున చదువరులు గమనించవలసిన విషయమేమనగా బిన్నమైన బోధ అన్నప్పుడు అది జూనియర్ జాక్సన్ గారి భిన్నమైన బోధ అని అర్థం మరియు (E.O.D.H) జవాబు అన్నప్పుడు మేము ఆయన అబద్ధ బోధకు ఇచ్చిన వివరణగా గ్రహించగలరు.

★ **<u>భిన్నమైన బోధ నెం.459 :</u> సంఘ క్రమము అనేది కేవలం బ్రానహాం గుడారమునకు మాత్రమే మరియు ఇతర వర్తమాన సంఘములకు ఇది సంబంధించినది కాదు.**

**E.O.D.H జవాబు :** ఈ కలలు కనే మనుష్యుడు సంఘ క్రమమునకు సంబంధించి దేవుని ప్రవక్త యొక్క బోధనతో అంగీకరించలేదు. మరియు బ్రాన్హాం గుడారమునకు సంబంధించిన కొంత మంది అనగా ఆయన చెప్పినది నిజమేనని ఎంత మందైతే అంగీకరించారో వారంతా బ్రాన్హాం గుడారమును విడిచిపెట్టి జూనియర్ జాక్సన్ యొక్క సంఘములో చేరిపోయారు. పిమ్మట జాక్సన్ తన సంఘములో ప్రజలు ప్రవచించుటకు, బాషలతో మాట్లాడుటకు మరియు బహిరంగ సమాజములో బాషలకు అర్థము చెప్పుటకు అనుమతించాడు అయితే ప్రవక్త దీనిని నిషేదించాడు. ప్రవక్త చెప్పినదేమనగా ఆరాధనకు ముందుగానే అన్ని వరములు వేదిక వద్దనుండి వాక్యము ప్రారంభమగు సమయమునకు ఆపుచేయబడవలసియున్నది అని చెప్పెను అదియును ఒక గది లోపట కూడుకున్నప్పుడు మాత్రమే అలా చేయవలెను గాని బహిరంగముగా చేయుట ప్రవక్త నిషేదించాడు అయితే దీనికి వ్యతిరేఖముగా వచ్చు కొంత మంది ప్రవక్తకే వ్యతిరేఖమయ్యారు అయితే ప్రవక్త అట్టి వారిని వేదిక వద్ద నుండి సరిచేశాడు.

★ **<u>ప్రవక్త మాట : 1022 - 124</u>** "ఎవరో ఒకరు వేరొక వ్యక్తి వద్ద నవ్వియున్నారట అదేమనగా గుడారమును విడిచిపెట్టి మరియు సంఘము కొరకు సహో॥ జూనియర్ జాక్సన్ వద్దకు వెళ్ళిపోయారు చెప్పిరి, "వారు మృతమైన పక్షుల మధ్యకు వెళ్ళియున్నారు" అటువంటి మాట మాట్లాడుటకు మీరు సిగ్గుపడవలెను నీవెవరవైననూ సరే, క్రీస్తులో నీవు నాయొక్క బిడ్డవైననూ నేను నీ గూర్చి సిగ్గుపడుదును మరలా అటువంటిది చేయవద్దు. జూనియర్ జాక్సన్ నా

యొక్క సహోదరుడు........... ఎందుచేతననగా నేను ఇచ్చట సంఘమును ఒక క్రమములో పెట్టినపుడు, మరలా బయటనుండి తిరిగి వచ్చునపుడు, ఆ యొక్క ఆత్మ వరములు ఇచ్చట ఉండునేమోనని చూచినప్పుడు, వారిలో సగం మంది దాని నుండి దూరముగా వెళ్ళిపోయిరి..... గద్దింపును స్వీకరించనివారెవరైననూ దుర్బీజులే అయితే ఆ గద్దింపు వచ్చినపుడు ఏమి జరిగినది ?....

అయితే ఇప్పుడు సహో॥ జూనియర్ జాక్సన్ దానితో విభేదించుటకు అతనికి హక్కు ఉన్నది. అది సహో॥ జూనియర్ యొక్క సమస్యలు. అది ఆయనకు సంబంధించినది. అయితే జూనియర్ జాక్సన్... నేనునూ మరియు మిగతా అందరును ఎలాగైతే ఈ వర్తమానమును నమ్ముచున్నారో అతడును ఆలాగునే నమ్ముచున్నాడు... కావున దానిని గూర్చి చెప్పవద్దు సహోదరులారా " (ప్రశ్నలు మరియు జవాబులు 64-0824 సా॥).

లేఖనానికి విరుద్ధమైన సేవకునితో ప్రవర్తించుటకు ప్రవక్తకు జ్ఞానమున్నది కావున సంఘములో పోరాటములను నివారించుటకు, సంఘములో ప్రశాంతతను నెలకొల్పుటకు మరియు సంఘమునకు వర్తమానము ఆటంకము లేకుండా వచ్చుటకు ప్రవక్త యొక్క గుడారము నుండి వెళ్ళిపోయిన వారిని ఆయన బహిరంగముగా ఖండించలేదు అయితే ఆత్మ సంబంధమైన ప్రజలు సంఘము యొక్క బోధనలు తప్పు అని గ్రహించుటకు ప్రజల వివేచనకు విడిచి పెట్టెను.

అదే విధమైన పద్ధతితో జాక్సన్ యొక్క సంఘము కొరకు కూడా దీనిని చెప్పెను అయితే చాలా తెలివిగా ప్రవక్త చెప్పినదేమనగా వరములను ఉపయోగించుట వాక్యమునకు విరుద్ధముగా ఉన్నచో మరియు దీనిని సరిచేసినప్పుడు ప్రజలు దిద్దుబాటును తీసుకొనలేనిచో అట్టివాడు దుష్ట సంతానమని చెప్పెను. మరియు అది జాక్సన్ యొక్క సమస్య అని కూడా చెప్పెను.

ప్రవక్త ఏమిచెప్పాడో అనే దానిని గ్రహించకన్నా జాక్సన్ తన బోధను ఎక్కువ చేసుకున్నాడు మరియు ప్రవక్త జాక్సన్‌ని గద్దించుటలో గల జ్ఞానాన్ని జాక్సన్ అర్ధము చేసుకోలేకపోయాడు సరికదా సంఘ క్రమము అనేది బ్రానహాం గుడారమునకు మాత్రమే గాని మిగతా సంఘములకు సంబంధించినది కాదు అని చెప్పెను అయితే ఆత్మ సంబంధమైన వరములు మరియు సంఘములో వరములను నియంత్రించుట (1వ కొరింధీ 12,14 అధ్యా॥ ను చూపించెను) ఇవి కేవలం బ్రాన్‌హాం గుడారమునకు మాత్రమే అయినచో పౌలు చెప్పినది కేవలం కొరింధీ సంఘానికి మాత్రమేనని? అది ఎంత మాత్రమును కాదు అలా అయినచో పౌలు యొక్క సూచనను దేవుని ప్రకవ్త బద్ధలు చేసినవాడవుతాడు కావున జూనియర్ జాక్సన్ కావచ్చు లేక ఏ భిన్నబోధకుడైనా కావచ్చు ప్రవక్త యొక్క సూచనను లక్ష్య పెట్టని ఎవడైననూ దుష్ట సంతానమే.

జాక్సన్ ప్రవక్తతోనూ మరియు సంఘ క్రమముతోనూ ఎప్పుడైతే విభేదించాడో, అవిధేయత చూపించాడో అప్పటి నుండే జాక్సన్‌కి సమస్య ప్రారంభమైనది. ఎందుకనగా ప్రవక్తను పెడ చెవిని పెట్టి దేవునితో ఆశీర్వదించబడిన వాడెవడునూ లేడు.

★ మీరు ఆయన ప్రవక్త లను నమ్ముకొనుడి అప్పుడు మీరు కృతార్థులగుదురు (2వ దిన॥ 20:20)

(E.O.D.H) ధైర్యముగా మరియు సాహసముగా భిన్న అబద్ధ బోధకుడైన జాక్సన్ యొక్క సవాలును తీసుకొన్నది మరియు ఇప్పుడు (E.O.D.H)జాక్సన్ యొక్క ఏడు ముద్రలు / ఏడు ఉరుముల ప్రణాళిక లేక కార్యక్రమమును

సాతాను సంబంధమైనదిగా నిరూపించుచున్నది.

ఈయన యొక్క ఏడు వర్తమానములను మరియు ఈయన యొక్క భిన్నమైన సిద్ధాంతములను, వాటి పునాదిని మేము ఛాలెంజ్ చేస్తున్నాము.

అయితే ఈ ఇద్దరు ముఖ్య అపొస్తలులు (Gan & Jackson) వారి యొక్క భిన్న బోధనలు ఒకే రకమైన పునాది మీద స్థాపించిరి గనుక మేము ఇప్పుడు జాక్సన్ యొక్క భిన్నబోధనలకు ఇచ్చుచున్న జవాబులు (మా గత (E.O.D.H) 1-12 పుస్తకాలలో ఇదివరకే ముద్రితమైనవి )ఇది వరకే రిచార్డ్ గేన్ గారికి కూడా ఇచ్చియున్నాము మేము ఈ భిన్న బోధనలు బయలు పరిచిన తరువాత (Elder) జాక్సన్ గారు మారుమనస్సు పొందెదరని నమ్ముచున్నాము. (గమనిక: ఈ పుస్తకము వ్రాసినప్పుడు సహో॥ జాక్సన్ గారు జీవించియున్నారని చదువరులు గ్రహించగలరు)

**✶ <u>భిన్నమైన బోధ నెం: 460 :</u> "జాక్సన్ గారు ఐదు విధములైన పరిచర్యలో ఒక ముఖ్య అపొస్తలుడు".**
**E.O.D.H జవాబు :** ఈ ఇద్దరు అపొస్తలులు అనగా సింగపూర్‌కి చెందిన రిచార్డ్ గాన్ మరియు జానియర్ జాక్సన్ వారి యొక్క పరిచర్యను కలలు మరియు అనుభవముల మీద నిర్మించిరి. అయితే సింగపూర్ గాన్ గారి యొక్క కల అతడికి ప్రత్యక్షమై అతడే ముఖ్య అపోస్తలుడని అతడే మొట్టమొదటి బహుమతి (First Prize) కొట్టేసాడు అదే రీతిగా జాక్సన్ గారు కూడా ముఖ్య అపోస్తలుడని ప్రకటించుకుంటున్నాడు. ఈ ఇద్దరు మనుషులు చాలా వ్యత్యాసముతో ఒకే రకమైన భిన్న బోధనలు బోధించుచూ మొదటి బహుమతి (First Prize) కొరకు అనగా ముఖ్య అపొస్తలుడు అనే బిరుదు కొరకు యుద్ధము చేసుకుంటున్నారు.

అయితే వినండి ఐదు విధములైన పరిచర్య ప్రస్తుతము భూమి మీద ఉన్నప్పటికీ అది ఏ రీతిగా ఉండాలో ఆ రీతిగా దాని స్థానములో లేదు. దీనిని మేము సాక్ష్యా ధారాలతో మా యొక్క ప్రచురణ అయిన E.O.D.H పుస్తకము నెంబరు 10 పేజీలు 66-91 లో వివరించాము... ఎందుకనగా దేవుని కుమారులు ఇంకనూ ప్రత్యక్షపరచడబలేదు.

**✶ <u>భిన్నమైన బోధ నెం : 461 :</u> ప్రకటన 10:3 చెప్పుచున్నదేమనగా ఏడు ఉరుములు వాటి - వాటి శబ్ధములు పలికెను. కావున ఆ ఏడు ఉరుములు ఏడుగురు మనుష్యుల యొక్క స్వరములే. మరియు సంపూర్ణ పరిశుద్ధాత్మ. వారు ఒకరికొకరు వేల మైళ్ళ దూరములో ఉండవచ్చు గానీ వారందరూ ఒకేలా విని ఒకటే మాట్లాడుదురు.**

<u>E.O.D.H **జవాబు :**</u> ఈ భిన్నమైన బోధ యొక్క సంపూర్ణ వివరణను గూర్చి మా యొక్క E.O.D.H పుస్తకమయిన నెంబరు 12, పేజీలు 172-175 వరకు చూడండి. ఏది ఏమైనప్పటికీ ముఖ్య అపోస్తలుడైన జాక్సన్ తనను మరియు గాన్‌ని తమకుతామే బయలుపరచుకొనుటకు పై పేర్కొనబడిన భిన్న బోధనలలో ఒక ముఖ్య విషయమును చెప్పాడు. ఈ ఇద్దరు మనుష్యులు మార్చి మార్చి ఒకే రకమైన భిన్న అబద్ధ సిద్ధాంతములను చెప్పుచూ నేనంటే నేనే ముఖ్య అపొస్తులుడనని కొట్టుకొంటున్నారు.

అయితే చూడండి, వీరిద్దరూ మొదటి బహుమతి కొరకు కాదుకదా చివరి బహూమతి (Last Prize) పొందుటకు కూడా అనర్హులు. ఎందుచేతననగా జాక్సన్ సిద్ధాంత ప్రకారముగా వారు ఒకే విషయమును విని, చూచి ఒకటే మాట్లాడుదురు. అయితే వీరిద్దరూ అలా మాట్లాడలేకపోవుచున్నారు.

కాబట్టి ఈ సిద్ధాంతము క్రీస్తు విరోధి నుండి వచ్చినది మరియు పరిశుద్ధాత్మ లేదు కదా, అతి గర్వము మరియు స్వార్ధము వీరిలో కనిపించుచున్నది. వారి యొక్క స్వంత మాటలు, ప్రవర్తన మరియు ప్రకటనల మూలముగా వారికి వారే బయలు పరచబడిపోయారు.

✶ **<u>భిన్నమైన బోధ నెం. 462 :</u> యేసు యోర్దాను నది ఒడ్డున తాను పొందుకున్న అనుభవం తరువాతనే దేవుడుగా మారెను.**

**E.O.D.H జవాబు :** యేసు పుట్టడమే ఇమ్మానుయేలుగా జన్మించాడు. వాక్యము దేవుడైయున్నాడు (ఈ భిన్నమైన బోధను గూర్చి ఇంకా ఎక్కువగా తెలుసుకొనగోరువారు మా E.O.D.H పుస్తకము నెంబరు 9లో పేజి 89 - 90 లలో చూడగలరు)

**<u>1) సాతానుని యొక్క పతనము మరియు పరీక్షను గూర్చిన సిద్ధాంతాలు</u>**:

✶ **భిన్నమైన బోధ నెం : 463 : ఈ శకానికి ముందు అనగా ఆదికాండము 1:2కు ముందుగా అనగా చరిత్ర కన్నా ముందుగా ఒక మనిషి లేక ఒక జీవి (Pre Historic Man) ఉండేవాడు.**

**<u>E.O.D.H జవాబు:</u>** ఈ భిన్నమైన బోధ దేవుని ప్రవక్త చెప్పిన ఒక అస్పష్టమైన మాటను తీసుకొని స్థాపింపబడినది.

292-1(92) “నేను నమ్ముచున్నదేమనగా ప్రతీ ఒక్క విత్తనానికి ఏదో ఒక నాగరికత నుండి లేక ఏదో ఒక దాని నుండి పునాది ఉన్నది, మరియు ఆ జలములు వేరు పడిన వెంటనే మరియు వెలుగు తాకిన వెంటనే, బయటకు వృక్షములు మరియు సమస్తమును వచ్చియున్నవి”. (నాలుగవ ముద్ర 63-0321).

ఈ యొక్క భిన్నమైన బోధకు మద్దతునిచ్చుటకు సహో॥ బ్రానహాం గారి యొక్క ఉపదేశములలో ఏ ఆధారమునూ లేదు ఇది కేవలం విజ్ఞాన శాస్త్రము Science మీద ఆధారపడినట్టిది. ఇటువంటి రకమైన రిచార్డ్ గేన్ గారి భిన్నమైన బోధ కూడా మా పుస్తకమైన E.O.D.H పుస్తకము నెం :12, పేజీలు 171-201 లో మేము వివరించాము. అపో॥ జాక్సన్ గారు విజ్ఞాన శాస్త్రమును బైబిల్‌కు ముడిపెడుతున్నారు మరియు మీరు ఫలించుడి అనే మాటను తీసుకుని భిన్న సిద్ధాంతము తయారు చేయుచున్నారు. అయితే పరిశుద్ధ గ్రంథములో నున్న ఏ ఒక్క మర్మమును కూడా బయలుపరచుటకు జాక్సన్‌కు అధికారము లేదు. కావున ఇతడు ఒక అబద్ధపు అపొస్తులుడు మరియు మోసపూరితమైన పనివాడు
(2వ కొరింధి 11).

✶ **<u>భిన్నమైన బోధ నెం : 464</u> ఆ యొక్క దేవదూతలు జంతువుల యొక్క సహజత్వమును మార్పు చేయుటకు అవి ప్రారంభించాయి మరియు అవి వాటిపైన పరిపాలన చేయుట... పిమ్మట జంతువులు కూడా మిగతా జంతువులను చంపుతూ మ్రింగుతూ... చిట్టచివరిగా భూ ఉపరితలమంతటిపై రక్తపు మరకలు... ఈరీతిగా భూగ్రహమంతా శూన్యముగానూ నిరాకారముగానూ ఉండినది. (ఆదికాండము 1:1)**

**<u>E.O.D.H జవాబు:</u>** వధువుకు ఒక ముఖ్య అపొస్తలుడు వింత మూగవాడిగా మాట్లాడటం చాలా ఆశ్చర్యంగా ఉంది అనగా ఆదికాండము 1:1 సృష్టికి సంబంధించి భూమి నిరాకారముగా ఉండుట అనే ఈ సంబంధమును ఇతడు చూచి చూడకుండాపోయాడు మరియు భూమి ఏ రీతిగా శూన్యముగా ఉన్నదో గ్రహించలేని బుద్ధిశూన్యుడు జాక్సన్.

ఆ పదము చాలా సామాన్యమైన అర్ధమిచ్చుచున్నది గదా దేవుడు ఆదియందు భూమ్యాకాశములను సృజించెను, భూమి నిరాకారముగానూ, శూన్యముగానూ ఉండెను. శూన్యము అనగా అర్ధము ఖాళీగా, నిరుపయోగముగా మరియు విలువలేనిదిగా. అంతేగానీ భూ ఉపరితలము పైన జంతువుల యొక్క రక్తపు మరకలతో ఉన్నదని కాదు. దేవదూతలు జంతువుల పైన పరిపాలన చేసినట్లుగా మరియు ఒక దాని మీద ఒకటి పడి చంపుకున్నట్లుగా లేఖనములలోగానీ లేక వర్తమానములో గానీ ఏ ఆధారము లేదు. ఈ ఇద్దరు ముఖ్య అపొస్తలులు కూడా ఏవో కొన్ని చారిత్రక కథల పుస్తకాలు చదివి ఇటువంటి బుద్ధిహీనతను బోధించుచున్నట్లున్నారు.

**✶ <u>భిన్నమైన బోధ నెం :465:</u> దేవుడు దేవదూతలు చేసిన పనికి అనగా దేవుని సృష్టికి అవి చేసిన పనికి దేవుడు వాటికి తీర్పుతీర్చియున్నాడు మరియు అవి అధికారము కింద ఉంచబడ్డాయి.**

**<u>E.O.D.H జవాబు:</u>** ఓ ముఖ్య అపోస్తలుడా, నీవెంత బుద్ధిలేని వాడవు! ఎందుకనగా మీ యొక్క ఈ బోధకు వర్తమానము గానీ లేఖనములు గానీ సహకరించుట లేదు. ఇటువంటి బుద్ధిహీన మాటలు మాట్లాడుట ఇప్పటికైనా ఆపివేయము. ప్రకటన 12 వ అధ్యాయం చాలా స్పష్టముగా చెప్పుచున్నదేమనగా దేవదూతలు చీకటి అగాధపు గొలుసుల చేత బంధింపబడి, తీర్పు తీర్చబడి మరియు కడవరి తీర్పునకు భద్రపరచబడినవి. అవి లూసీఫర్ ద్వారా తప్పుడు మార్గమునకు నడిపింపబడివని మరియు అతడు దేవునికి వ్యతికేఖముగా తిరుగుబాటు చేసెను. ఈ భిన్నబోధను బలపర్చుటకు వాక్యములో గానీ లేక వర్తమానములో గాని దేవదూతలు జంతువులను ఇబ్బంది పెట్టటం మూలముగానే తీర్పుతీర్చబడినవి అని ఏ ఆధారమును లేదు (యెషయా 14వ అధ్యా॥ మరియు యెహెజ్కేలు 28వ అధ్యా॥)

**✶ <u>భిన్నమైన బోధ నెం. 466 </u>: ఆదాముకు దేవుడు అనుగ్రహించిన జంతురాజ్యము అది ఒక నూతన గుంపు మరియు ఎక్కడో ఒక చోట ఒక మట్టి రంధ్రము నుండి దేవుడు వాటి రూపమును ఏర్పరిచాడు  కావున అవి ఏ రూపములో ఉండవలెనని దేవుడు కొరుకున్నాడో ఆ రూపములోనే దేవుడు వాటిని పునరుత్థానము చేశాడు... మరియు వాటినే ఆయన ఆదాము వద్దకు తీసుకువచ్చాడు.**

**<u>E.O.D.H జవాబు:</u>** లేఖనములో ఇలా వ్రాయబడియున్నది వాటి వాటి జాతి ప్రకారముగా భూమి మీద దేవుడు జంతువులను చేసెను. మరియు దేవుడు ఇలా చెప్పెను "మన స్వరూపమందు మనము నరుని చేయుదము". (ఆదికాండము 1:25-26) ఈ ఇద్దరు అపోస్తలులు కూడా వారి యొుక్క పరిశుద్ధ గ్రంథమును బాగుగా చదువుటలేదు ఇది చాలా దిగ్భ్రాంతిపరుచు విషయము. సృష్టి చేయుటకు మరియ పునరుత్థానమునకు సంబంధించిన ఆ పదాలు ను కూడా వీరు విడదీయలేక పోవుచున్నారు. మరియు వీరి యొక్క గొప్ప బుద్ధిహీనత ఏమనగా జంతువులు ఒక గొప్ప బురద రంధ్రము నుండి పునరుత్థానమయ్యాయని. మరియు అవి సృష్టికి ముందే ఉండేవని పిమ్మట పునరుత్థానమయ్యావని వీరంటున్నారు. ఒక భిన్నబోధకుడు సృష్టినుండి పునరుత్థానమునకు దేవుని వాక్యమును ఎలా మార్చుచున్నాడో ఇది ఒక ఆశ్చర్యం.

**✶ <u>భిన్నమైన బోధ నెం : 467:</u> శాస్త్రజ్ఞులు పిలుచుచున్న నేటి ఆధునిక మానవులు (90,000 సంవత్సరాలు పూర్వపు మనిషి అప్పుడున్న ఆ సర్పమే మరలా పునరుత్థానమయ్యెను పిమ్మట అది జంతు సామ్రాజ్యమునకు అధిపతియై పిమ్మట ఆదామునకు ఇవ్వబడెను.**

**<u>E.O.D.H జవాబు :</u>** ఈ భిన్నమైన బోధకు మద్దతిచ్చుటకు ఏ విధమైన లేఖనము గానీ వర్తమాన కొటేషన్ గానీ లేదు.

ఆదికాండము 1వ అధ్యాయము సర్పపు లేక ఏ మృగము కూడా మరలా పునరుత్థానమైనట్లుగా ఆధారము లేదు గానీ సమస్త జంతువులు, పక్షులు, మత్స్యములు యొక్క సృష్టిని గూర్చి చెప్పుచున్నది. ఈ భిన్నమైన బోధను వారు వాదించి నిరూపించుకొనుటకు ఈ ఇద్దరు అపొస్తలులను కూడా కనీసం ఒక్క బైబిలు లేఖనమునైనా ఇవ్వమని మేము సవాలు చేస్తున్నాము.

★ **<u>భిన్నమైన బోధ నెం 468 :</u> "దేవుడు మనము మన పోలిక చొప్పున మన స్వరూపమందు నరులను చేయుదము అనగా దేవుడు ఇచ్చట తన యొక్క దేవదూతలతో మాట్లాడుచున్నాడు"**

**<u>E.O.D.H జవాబు:</u>** పైన చెప్పబడిన భిన్నమై బోధను గూర్చి సంపూర్ణ వివరణ మేము మా పుస్తకమైన E.O.D.H పుస్తకము నెంబరు: 9 పేజి 104 నుండి 107 వరకు ఇచ్చియున్నాము కావున చదువరులు మా ఇతర E.O.D.H పుస్తకములను కూడా తెప్పించుకొని రిఫర్ చేయగలరు. జాక్సన్ పెద్దగారు దేవుని వాక్యముతో మరియు ప్రవక్తతో విభేదించుచున్నాడు. ఈయన చెప్పిన భిన్నబోధను మన స్వరూపమందు మన పోలిక చొప్పున" అనే లేఖనమే ఇతని సిద్ధాంతమును ఖండించుచ్నుది. ఒక వేళ దేవుడు దేవదూతలతో ఈ మాట చెప్పినచో అప్పుడు ఆయన మన స్వరూపమందు మన పోలిక చొప్పున అని ఏక వచనము వాడక మన స్వరూపముల యందు మన పోలికల చొప్పున అనే బహువచన సంబోదదాయకం వాడేవాడు. చూడండి, దేవదూతలు దేవుని స్వరూపమందు లేరు, కేవలం మనిషి మాత్రమే ఉన్నాడు (ఆదికాండము 1:26-27) ఏ మానవుడు కూడా సృజించబడక పూర్వము దేవుని ఆలోచనలో, <u>దేవుని రూపములోనున్న ఒకే ఒక వ్యక్తి క్రీస్తు మాత్రమే మరియు క్రీస్తు దేవుని యొక్క ఆత్మ కుమారుడు (కొలస్సీ 1:15), క్రీస్తు అదృశ్యదేవుని యొక్క దృశ్య రూపము.</u>

★ **<u>భిన్నమైన బోధ నెం : 469 :</u> "ఆ రీతిగా భూమ్యాకాశముల సృష్టి దాని సమస్తము పూర్తి కాగా" ఈ వాస్తవమును దేవుడు తన మనసులో అంతనూ సమాప్తమైనదని మాట్లాడియున్నాడు. ఆయన సమస్తమునూ కొన్ని కోట్ల సంవత్సరాల క్రితమే నిర్మించియున్నాడు..... అయితే దానిని తన ఆత్మలోనే సృష్టించియున్నాడు.... మరియు దేవుడు మనిషిని నేల మట్టి నుండి చేసెను భూమి మీద ఆయన చేసిన మొట్టమొదటి భౌతికమైన వస్తువు మనిషి మాత్రమే.**

**<u>E.O.D.H జవాబు:</u>** పై చెప్పబడిన జాక్సన్ గారి బుద్ధిహీనమైన భిన్నబోధ చదువుటకు కూడా కలవరముగానున్నది మరియు బైబిలు కన్నా మరియు ప్రవక్త కన్నా ఎక్కువ తెలుసని గొప్పలు చెప్పుకొని ముఖ్య అపోస్తలునికి, మనిషి మరియు జంతువుల మధ్య నున్న భౌతిక సృష్టికి మధ్య తేడా తెలియదేమో! ఇది ఒక మూగతనము ! ఈయన యొక్క భిన్నబోధను ఓడించుటకు మనకు చాలియున్న ఆధారమేమనగా దేవుని వాక్యమే ఎందుకనగా ఇతని భిన్న బోధను సమర్ధించుటకు ఒక లేఖనము గానీ లేక ఒక కొటేషన్ గానీ లేదు.

★ **<u>భిన్నమైన బోధ నెం :470:</u> ఆదికాండము 2:4 అనేది ప్రారంభపు సృష్టి కాదు. ఇది కోల్పోయిన దానిని మరలా చేసే పున:సృష్టి అనగా నివాసయోగ్యమైన గ్రహముగా మరలా తయారు చేయుటకు చేసినది అనగా భూమిని మరలా పూర్తిగా నింపు కార్యక్రమము కొరకు.**

**<u>E.O.D.H జవాబు:</u>** ఆది కాండములో సృష్టి పునర్నిర్మాణం గురించి మద్దతునిచ్చు ఏ లేఖనము కూడా లేదు. ఇది సంపూర్తిగా భిన్న బోధకుల యొక్క ఊహ మాత్రమే. పాస్టర్ జాక్సన్ గారు తన బైబిల్‌ను మొట్టమొదటగా బాగా చదివి లేఖనము యొక్క సామాన్యతను అర్ధము చేసుకొనవచ్చు ఇటువంటి సిద్ధాంతమును తయారుచేయడని నేను నమ్ముచున్నాను. ప్రవక్త ఇట్టి దానిని ఎన్నడూ బోధించలేదు ఎందుకనగా లేఖనము అది వ్రాయబడిన సామాన్యతను

ప్రవక్త అర్ధము చేసుకున్నాడు గనుక. ఆయన ఇట్టి భిన్న సిద్ధాంతమును ఎన్నడూ బోధించలేదు. కావున మనము దీనిని ఎందుకు నమ్మవలెను? ఇది సంపూర్ణముగా లేఖన రహితము మరియు వర్తమానములో కూడా లేదు. ఇది విజ్ఞాన శాస్త్రము మీద మరియు చరిత్రకు పూర్వపు జీవి గూర్చి చెప్పే సిద్ధాంతము.

★ **<u>భిన్నమై బోధ నెం :471 :</u> మనిషి మన యొక్క ఏదేనులో ప్రాంభములోనే సర్పమును పోగొట్టుకున్నాడు లేనిచో సర్పము ఒక దాసునిగా సృష్టిగా జీవించి ఉండేది పిమ్మట అవి అన్ని రకాలై పనులులో మనిషకి తోడ్పడి ఉండి ఉండేవి.**

**<u>E.O.D.H జవాబు</u>:** అపొస్తలుడుగా చెప్పుకొనుచున్న సింగపూర్ రిచార్డ్ గాన్ మరియు జాక్సన్ ఈ ఇద్దరు అపొస్తలులు కూడా ఇదే రకమైన భిన్న సిద్ధాంతము మీదనున్నారు. ఈ సర్పము ఆదాము యొక్క గృహానికి ఎన్నడూ దాసుడుగా లేడు భూమిని సేద్యపరచుటకు అతడు భూమి నుండి మరలా లేపబడినవాడు కాదు. మనిషి మాత్రమే భూమిని సేద్యపరచుటకు సృష్టించబడెను అంతేగానీ విజ్ఞాన శాస్త్రము మరియు ఈ భిన్న బోధకులు ఆలోచించురీతిగా ఆదాము యొక్క పనిని తీసుకొనుటకు వచ్చినవాడు సర్పము కానేకాదు. అయితే గమనించండి ఆదాము తన పతనము తరువాత కూడా భూమిని సేద్యపరుచుట కొనసాగించాడుఎందుకనగా ఆదాము తన ఆహారమును మరి కఠినముగా పొందుకొనుటకు దేవుడు నేలను శపించెను (ఆదికాండము 3) ఆదాము యొక్క వృత్తిన దేవుడు మార్చినట్లుగా లేఖనములలో ఎచ్చటనూ వ్రాయబడలేదు.

<u>2) పరదైసు లేక నూతన నగరమును గూర్చిన సిద్ధాంతాలు</u>

★ **<u>భిన్నమైన బోధ నెం. 472:</u> ప్రకటన 21లో నున్న నూతన యెరూషలేము గొర్రెపిల్ల భార్యగా పేర్కొనబడినది. అయితే దీనిని మీరు అక్షరార్ధమైన నగరమే అని భావించినచో అనగా భౌతికమైన, ఖనిజ పదార్ధముగా భావించినచో అప్పుడు మీరు బహుభార్యత్వము అనే అంశమును సమర్ధించుచున్నట్లు అర్ధము. కావున ఈ నగరము ఆత్మసంబంధముగా మాత్రమే సూచించబడినది.**

**<u>E.O.D.H జవాబు :</u>** ఆ నగరము గొర్రెపిల్ల యొక్క భార్యను సూచించుచున్నది. ప్రకటన 21 ను చదువు ఏ ఒక్క వ్యక్తి అయినా ఆ నగరము వాస్తమైన, అక్షరార్ధమైన నగరమే అని అర్ధము చేసుకొనగలడు. మన యొక్క పెద్ద ప్రవక్త అయిన మలాకి 4:5,6 కూడా ఆ అధ్యాయమునే ఉపయోగించి పరలోక పెండ్లి కుమారుడు మరియు భూలోక పెండ్లి కుమార్తె అనే సందేశమును ప్రసంగించిరి. దానిని భిన్నంగా చెప్పుటకు జాక్సన్, నీవెవడవు ? నీవు దేవుడవా లేక ఆ ప్రత్యక్షతనిచ్చిన దేవుని కన్నా గొప్పవాడవా? నీవు దేవుడవు కాదు గనుక మేము ప్రవక్తనే నమ్మెదము.

ఇట్టి రకమైన తప్పుడు బోధను కనుగొనుటకు నీవు ఒక జ్ఞానము లేని బుద్ధిహీనుడవు మరియు నీ భిన్న సిద్ధాంతము వాక్యపు పరీక్షకు నిలువనేరదు. క్రీస్తు బహుభార్యత్వము గలవాడు కాదు. అట్టి జ్ఞానమైన నెపమును ఎవరు వినగలరు? ఆ నగరము క్రీస్తు యొక్క వధువుకు మాదిరిగా ఉన్నదని నీవు అర్ధము చేసుకొనలేవా, ఓ ముఖ్య అపొస్తులుడా? నీవు దీనిని తృణీకరించినచో ఆ నగరము యొక్క వర్ణన వధువుకు సరిపోయేటట్లుగా ఎలా నీవు వివరించగలవు? ఆమె ఒక్కతే పదిహేను వందల మైళ్ళ వెడల్పుతో బంగారు వీధులతో లేదు కదా? కావున దీనిని గూర్చి నీవు ఇంకొక సిద్ధాంతమును తయారుచేస్తావు కాబోలు. వధువు ఈ భూమి మీదనే ఉంటుండగా ఆ నగరము వెయ్యి సంవత్సరముల మిలీనియమ్ చివరన వధువు భూమి మీద ఉంటుండగా దిగి రాబోవుచున్నది. కావున నీ సిద్ధాంతము మాత్రము దెయ్యము నుండి వచ్చినదిగా నిరూపణ అగుచున్నది.

★ **<u>ప్రవక్త మాట :</u>** పదిహేను వందల మైళ్ళ చతురస్రము. ఓ, ఏమి ఆ నగరము. అయితే గమనించండి సముద్రము

ఇక లేదు. అయితే ఎత్తు మరియు వెడల్పు రెండునూ సమసమానమే. ఆ రీతిగా అది పదిహేను వందల మైళ్ళ విశాలము, 1500 మైళ్ళ వెడల్పు, 1500 మైళ్ళు ఎత్తు. 1500 మైళ్ళు దానిని గూర్చి ఆలోచించండి ధగధగ మెరయుచున్న బంగారము. మరియు ఆ నగరము చుట్టూ గోడ ఉన్నది. (భవిష్యగృహము 64 - 0802)

**✶ <u>భిన్నమైన బోధ నెం: 473</u> ఏదేను తోట కూడా ఆత్మ సంబంధమైనది మరియు దేవుడు వృక్షములను, పక్షులను మొ॥ సృష్టించినప్పటికీ అది కొత్త ఆత్మ సంబంధమైన ప్రపంచము మరియు మానవునికి ఈ భౌతిక ప్రపంచములో ఉంచిన మరికొంత ప్రపంచము. అయితే ఆ నిర్మాణము కూడా ఒక నగరమునకు సూచనగా నున్నది.**

**<u>E.O.D.H జవాబు:</u>** ఓ ముఖ్యమైన వాడా, ఇది ఎంతో మూఢత్వము. నీ మూఢత్వముతో నాకు పనికల్పించావు ! ఈ ఇద్దరు మనుషులు కూడా ఏదేను తోటను ఆత్మ సంబంధముగా మాట్లాడుతారని నేను ఊహించలేకపోయాను. ఇది ఒక గుడ్డి సిద్ధాంతము మిస్టర్ జాక్సన్, నీ యొక్క భిన్న బోధనలను ఇంతవరకూ ఏ ఒక్కరూ ఎందుకు ఛాలెంజ్ చేయలేదో ఆశ్చర్యము లేదు ఎందుకనగా ఇదంతా సమయమును నీతో దుర్వినియోగము. అయినప్పటికీ E.O.D.H ఈ ఛాలెంజ్‌ను ఎందుకు తీసుకొన్నదనగా **నీవు ఏ ఒక్కరి కంటే మేధావివి కాదని మరియు అన్యజనులకు ముఖ్య అపొస్తలుడుగా పిలుచుకున్న నీవు ఆత్మ సంబంధముగా నీవు ఎంతో మూగ, గుడ్డి వాడివని సర్వ ప్రపంచానికి చెప్పుటకు మేము ఈ సవాలు తీసుకున్నాము.**

**✶ <u>భిన్నమైన బోధ నెం. 474:</u> దేవుడు ఆదామును మరియు హవ్వను ఏదేను వనము నుండి తోలివేసిన తరువాత నుండి వారి నుండి దేవుడు తన సన్నిధిని ఎత్తి వేశాడు మరియు ఆయన యొక్క పరలోక సంబంధమైన నిర్మాణమును మరియు భూలోక కార్యక్రమాలకు సంబంధించిన వాటిని కూడా వారి మధ్య నుండి తొలగించివేసెను.**

**<u>E.O.D.H జవాబు:</u>** ఇది ఒక సంపూర్ణ అవిశ్వాసము మరియు వాక్యమును వంకర చేయుటయైయున్నది ఆదికాండము 3:23 - "దేవుడైన యెహోవా అతడు ఏ నేలనుండి తీయబడెనో దానిని సేద్య పరచుటకు ఏదేను తోటలో నుండి అతనిని పంపివేసెను." వారు వనము నుండి తోలివేయబడ్డారు. అంతేగానీ నీవు చెప్పుచున్నట్లుగా ఏదేను తోటగానీ లేక దేవుని మహిమ గానీ వారిని విడిచిపెట్టలేదు నీ సిద్ధాంతమును నేను పైన ఇచ్చిన లేఖనమునకు సరిపోదు ఎందుకనగా నేలను సేద్యపరచుటకు ఆదాము వెళ్లెను.

<u>3) ఏదేను యొక్క రెండు చట్టములు :</u>

**✶ <u>భిన్నమైన బోధ నెం. 475:</u> దేవుని యొక్క నిజమైన పునరుత్పత్తి కార్యక్రమము శృంగారము (సెక్స్) ద్వారానే.**

**<u>E.O.D.H జవాబు:</u>** జాక్సన్ తయారు చేసిన ఇటువంటి అబద్ధ బోధను అపోస్తులుడుగా చెప్పుకొనుచున్న రిచార్డ్ గాన్ కూడా తయారుచేసెను. మరియు ఈ సిద్ధాంతాలను మేము తృణీకరించి తప్పుగా బయలుపరుస్తున్నాము. పాఠకులు దీనిని గూర్చి సంపూర్ణ వివరణ కొరకు మా ఇదే పుస్తకమైన E.O.D.H పుస్తకము సంఖ్య 9లో పేజి 190 లో చదువగలరు.

✶ **<u>ప్రవక్త మాట:</u>** "ఇప్పుడు, ప్రపంచము నింపబడాలి అయితే అది దేవుడు ఆదిలో తన సృష్టిని ఎలా సృష్టించాడో అలాగే తప్ప, శృంగారపు వాంఛ ద్వారా కాదు... ఈ కారణముచేతనే యేసు శృంగారపు వాంఛ లేకుండా ఒక స్త్రీ ద్వారా రావలసివచ్చినది. ఆయన ఒక కన్యకకు జన్మించాడు అయితే, హల్లెలూయా ! ఒక కాలము రాబోవుచున్నది అప్పుడు ఏ విధమైన శృంగారము ఇక ఉండదు. అప్పుడు దేవుడు ఆయన పిల్లలను ఆదిలో ఎలాగైతే చేశాడో అలాగే

భూమి యొక్క ధూళి నుండి పిలుస్తాడు. ఒక స్త్రీ ద్వారా కాదు గానీ మట్టిముద్దను మలుచుట ద్వారా మరియు జగత్ సంబంధమైన కిరణముల ద్వారా మరియు పెట్రోలియం ద్వారా ఆయన మొదట్లో ఆదామును ఏ రీతిగా చేసెనో ఆ రీతిగానే మరలా సృష్టించును (వివాహము మరియు పరిత్యాగము 65 - 0221 ఉ॥).

**★ <u>భిన్నమైన బోధ నెం : 476 :</u> నేను నీ దు:ఖమును మరియు ప్రసవవేదనను మిక్కిలి హెచ్చించెదను అని దేవుడు స్త్రీతో చెప్పినదానికి అర్థమేమనగా ఆమె యొక్క ఋతుస్రావ దినాల సంఖ్యను హెచ్చించుట అని.**

**<u>E.O.D.H జవాబు:</u>** జాక్సన్ పెద్ద గారు ఆయన యొక్క భిన్న బోధనలను తయారు చేయుటకు విజ్ఞాన శాస్త్రము మీద ఆధారపడుచున్నారు. ఈ భిన్నబోధను సమర్ధించుటకు బైబిలులో గానీ లేక లేఖనములలో గానీ ఏమీ లేదు. స్త్రీ యొక్క ఋతుస్రావదినాలను దేవుడు హెచ్చించునట్లుగా లేఖనాలలో ఎక్కడా పలుకబడలేదు. అచ్చట సాధారణముగా చెప్పబడినదేమనగా ఆమె ప్రసవసమయములో ఆమె యొక్క దు:ఖమును లేక వేదనను హెచ్చించెదను అని. అయితే ఇతడు గణిత శాస్త్రజ్ఞుని వలె ఆయన జ్ఞానమును మంచి చెడుల తెలివినిచ్చు వృక్షము మీద ఆధారము చేసుకొని లెక్కలు గణించుచున్నాడు. కావున ఇతడు అట్టి మాటలు విడిచిపెట్టి ప్రకటన 10:7 యొక్క ప్రవక్త ఏమి చెప్పాడో వినవలెను. ఎందుకనగా ఇతడు ప్రవక్త కన్నా గొప్పవాడు కాడు.

**★ <u>ప్రవక్త మాట:</u>** "మీరు ఫలించి భూమి మీద విస్తరించుడి" (జలప్రళయము తరువాత) గమనించండి, భూమి అంతా ఫలించి నిండి ఉండాలి, ఆదాము ఆదిలో చేసినట్లుగా .... ఇప్పుడు సర్ప సంతానము మరలా ఎలా వచ్చినదో మీరు గ్రహించగలిగారా? భూమిని ఏది మరలా నింపియున్నది? మీరు గ్రహించారా? (భవిష్యగృహము 64-0802).

**★ <u>భిన్నమైన బోధ నెం.477:</u> గర్భము ధరించుట అను ఈ కార్యక్రమము చాలా పవిత్రమైనది ఎందుకనగా దేవుడే స్వయముగా దానిని ప్రవేశ పెట్టాడు. ఈ భూగ్రహం మరలా నింపబడుటకు మరియు విమోచింపబడుటకు అది ఒక్కటే మార్గము.**

**<u>E.O.D.H జవాబు:</u>** పై ఈ భిన్నబోధ దెయ్యము యొక్క భయంకరమైన అబద్ధం. సెక్స్ ద్వారా భూమిని నింపుటకు ఆదిలో దేవుని ప్రణాళిక కానేకాదు. ఇది దెయ్యము యొక్క ప్రణాళిక అందుకే ప్రజలు మరణిస్తున్నారు. అయితే యేసుక్రీస్తు చనిపోయినా సరే తన ప్రాణాన్ని మరలా తీసుకొనుటకు ఎందుకు శక్తి గలవాడయ్యాడనగా అతడు పలుకబడిన మాట ద్వారా జన్మించాడు మరియు సెక్స్ ద్వారా జన్మించలేదు గనుక. ఇందుమూలముగానే మనము తిరిగి జన్మించవలసిన అవసరమున్నది ఎందుకనగా మన యొక్క మొదటి సెక్స్ జన్మ తప్పు గనుక (వివాహము మరియు విడాకులు - 1965).

4) <u>ప్రకటన 12లో నున్న స్త్రీ :</u>

**★ <u>భిన్నమైన బోధ నెం. 478:</u> పై భిన్నమైన బోధ లేఖనాలకు మరియు ప్రవక్త యొక్క వర్తమానమునకు వ్యతిరేఖమైనది. ఇది అగాధములో నుండి వచ్చిన ఒక అబద్ధ బోధ. ప్రకటన 12వ అధ్యాయములో నున్నది ఇశ్రాయేలు జాతి మాత్రమే కాదు గానీ నూతన నిబంధన సంఘము కూడా అందులోనున్నది.**

**★ <u>ప్రవక్త మాట:</u>** ప్రకటన 12వ అధ్యాయములో ఆకాశములో కనిపించు ఒక స్త్రీని మనము చూచుచున్నాము మరియు ఆమె ఒక శిశువుకు జన్మనిచ్చుటకు వేదనపడుచున్నది మరియు ఆమె పాదము క్రింద చంద్రుడున్నాడు, ఆమె తలపై సూర్యుడున్నాడు. ఇప్పుడు, అది... అది ధర్మ శాస్త్రమును సూచించుచున్నది. అయితే సంఘము కూడా.... ఆ స్త్రీ సంఘమైయున్నది మరియు ఆమె పాదముల క్రిందనున్న చంద్రుడు ధర్మ శాస్త్రమునకు మాదిరిగానున్నాడు

మరియు ఆమె శిరస్సుపై నున్న సూర్యుడు కృపాయుగానికి మాదిరిగానున్నాడు. (ఛాయను కలిగియున్న ధర్మశాస్త్రము 54-1203).

**★<u>భిన్నమైన బోధ నెం.479:</u> పక్షిరాజు రెక్కలు వంటి రెండు రెక్కలు ఇవ్వబడిన ఆ స్త్రీ దాని అర్థమేమనగా ఆమె ఇద్దరు ప్రవక్తల నుండి ఒక వర్తమానమును పొందుకొనుటను మరియు అది దేవుడు యూదులను మూడున్నర సంవత్సరముల మహా శ్రమల కాలంలో రక్షించటానికి ప్రపంచములో ఏర్పరచిన ఒక ప్రత్యేకమైన భౌగోళిక ప్రదేశం.**

**★ E.O.D.H జవాబు:** అబద్ధ బోధకుడైన జాక్సన్ ఈ వర్తమానము యొక్క విశ్వాసి అయినచో పరిశుద్ధ గ్రంథము యొక్క లేఖనములన్నియు బయలుపరుచుటకు ప్రకటన 10:7 లో నున్న ప్రవక్త వచ్చెను గానీ ఇతడు (జాక్సన్ కాదని గ్రహించవలెను). ఇతడు వర్తమానమును మరలా పరిశీలించవలెను మరియు నేను కనుగొనిన ప్రవక్త యొక్క ఈ దిగువ చెప్పబడిన మాటనే అతడు కూడా కనుగొనవలసియున్నాడు.

**★ <u>ప్రవక్త మాట :</u>** ఈ అమెరికా సంయుక్త రాష్ట్రములు అతిలోతుగా కుళ్ళిపోయినవి. అవునండి. దానిని నేను మీకు నిరూపించెదను.... ప్రకటన 12వ అధ్యాయములోనున్న ఈ స్త్రీ మరియు ఆమె కనిన ఆ మగ శిశువు దేవుని సింహాసనమునకు తేబడినప్పుడు ఆ స్త్రీ తన సంరక్షణ కొరకు అరణ్యమునకు వెయ్యిన్ని రెండు వందల అరువది దినములు పోషింపబడుటకు దేవుడామెకు స్థలము నిర్ణయించెను అది సరిగ్గా (Plymouth) బండ నుండి సంఘము మత స్వాతంత్ర్యమునకు, ఇచ్చటకు వచ్చువరకు ఆమె (U.S.A) ఇచ్చట స్థిరపడిన సయము వరకు. (మృగము యొక్క ముద్ర - 54-0513)

**★ <u>భిన్నమైన బోధ నెం : 480 :</u> దేవుడు 1,44,000 మంది యొక్క జీవితాలను వేరు చేస్తాడు ఎందుకనగా శ్రమకాలము గతించిన పిమ్మట వారు వారి యొక్క అక్షయమైన శరీరాలతో క్రీస్తుతో కూడా వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుటకు అయితే వధువుసంఘమునకున్న సమాన శక్తి వలె మాత్రము కాదు.**

**★ <u>E.O.D.H జవాబు:</u>** ఇది చాలా పిచ్చితనము. జాక్సన్ గారు మానసిక ఆసుపత్రికి వెళ్లి పరీక్షించుకొంటే మంచిది ఎందుకనగా సింగపూర్ గాన్ గారు కూడా కొన్ని మానసిక పరీక్షలు ఇది వరకే చేసుకున్నాడు. నేను ఇంత వరకూ ఎన్నడూ వినని పిచ్చితనము ఇదే. వీదిద్దరూ కూడా ఐదవ ముద్రకు వ్యతిరేఖముగా మాట్లాడుచున్నారు ఎందుకనగా 1,44,000 మంది ఈ మిగతా సహదాసులుగా పరింగణింపబడతారు గదా. ఏడు ముద్రల ప్రత్యక్షత గ్రంథములో దేవుని ప్రవక్త కూడా దీనిని నిశ్చయం చేశాడు. నేను చూపిస్తున్న ఈ కొటేషన్‌ను జాక్సన్ చదువుకొనవచ్చును.
ప్రకటన 6:11- ''తెల్లని వస్త్రము వారిలో ప్రతివాని కియ్యబడెను; మరియు - వారి వలెనే చంపబడబోవువారి సహదాసుల యొక్కయు సహోదరుల యొక్కయు లెక్క పూర్తియగు వరకు ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను.

<u>5)పునరుత్థానమును గూర్చి సిద్ధాంతాలు :</u>

**★ <u>భిన్నమై బోధ నెం. 481:</u> మొదటి పునరుత్థానమునకు మూడు క్రమములు లేక భాగములున్నవి. క్రీస్తు మృతులలో నుండి లేచి నిద్రించిన వారిలో ప్రథమ ఫలమాయెను... ఆయన పరమునకు ఆరోహనమాయెను మరియు అతనితో లేచిన వారందరిని కూడా తీసుకుని వెళ్ళెను.... ఇదియే మొట్టమొదటి క్రమము... ఆయన మన సంఘమును లేపునప్పుడు కూడా, సంఘమునకు మొదటి పునరుత్థానములో ఇది రెండవ క్రమమై ఉంటుంది.**

**E.O.D.H జవాబు:** (Elder Jackson) ఈ విషయములో గందరగోలములో నున్నారు. ఎందుకనగా ఇతడు రెండు పునరుత్థానములనూ కలగలపు చేయుచున్నాడు. అవేమనగా మత్తయి 27లో నున్న పాత నిబంధన పరిశుద్ధుల మొదటి పునరుత్థానము మరియు యేసు క్రీస్తు వధువు యొక్క క్రొత్త నిబంధనలోనున్న మొదటి పునరుత్థానమును. అయితే ఈ రెండునూ ఒక్కటి కావు. ఎందుకనగా పాత నిబంధన పరిశుద్ధులు క్రొత్త నిబంధన వధువుతో పాలి భాగస్తులు కారుగానీ వారు దావీదు రాజ్యములో పాలితులుగా ఉంటారు.

**ప్రవక్త మాట :** "సంఘము, నులివెచ్చగా నున్న సంఘము ఎన్నికచేయబడిన వధువు తప్ప మరెవరైననూ వారంతా శ్రమల కాలము గుండా వెళ్తారు. వారు మొదటి పునరుత్థానములో లేవరు. ఎందుకనగా ఆ వెయ్యి సంవత్సరములు గడుచు వరకు కడమ మృతులు బ్రతుకలేదు". (ప్ర మరియు జ 64-0823 సా॥).

6) శాశ్వత సువార్తను గూర్చి :

★ **భిన్నమైన బోధ నెం :482 దానియేలు 70 వ వారము మధ్యలో ఆ ఇద్దరు ప్రవక్తలు మృతి చెందిన పిమ్మట 1,44,000మంది మూడున్నర సంవత్సరములు సకల దేశములకు శాశ్వత సువార్తను చేసి బోధించుటకు గల వారి యొక్క పిలుపును నెరవేర్చుకుంటారు అదియే ప్రకటన 14వ అధ్యా॥లో ఉన్న ముగ్గురు దూతల యొక్క వర్తమానపు నెరవేర్పు.**

★ **E.O.D.H జవాబు:** జాక్సన్ అను ఇతడు పరిశుద్ధ గ్రంధము మీద తన యొక్క స్వంత సిద్ధాంత అనువాదమును కలిగియున్నాడు. అయితే ప్రవక్త ఏమి చెప్పాడో దానినే మేము నమ్మెదము.

**ప్రవక్త మాట :** (ప్రకటన 14:6-12) గమనించండి, ఆ మొదటి దూత సంస్కరణ, లూథర్ సువార్తను బోధించాడు. రెండవ దూత వెస్లీ శుద్ధీకరణము బోధించాడు. సంఘములోనున్న జారత్వమును ఆయన ఖండించాడు అయితే మూడవ వర్తమానము, పెంతుకోస్తు వర్తమానము, నిజ వర్తమానికుడు మృగము యొక్క ముద్ర నుండి తప్పించుకొనుడి అని చెప్పును మృగము యొక్క ముద్ర నుండి తప్పించుకొనుడి అని చెప్పును మరియు "ఎవరైతే మృగము యొక్క ముద్రను వేయించుకుంటారో అతడు దేవుని ఉగ్రత అనే పాత్రను త్రాగును అప్పుడు దేవుని ఉగ్రత, కోపము అను మద్యమును వాడు త్రాగును, అది ప్రజల మీద కుమ్మరింపబడును " (మృగము యొక్క ముద్ర 61-0217).

7) రెండవ తరము యొక్క కాలము (యుగము) :

★ **భిన్నమైన బోధ నెం: 483 : మత్తయి 19వ అధ్యా॥లో యేసు రాబోవు యుగము (తరువాత తరం) అని వాడిన పదం ఒక ప్రత్యేక యుగానికి, వెయ్యి సంవత్సరాల పరిపాలనకు మరియు వేరే తరానికి సంబంధించినది.**

★**E.O.D.H జవాబు:** ఈ భిన్నాభిప్రాయము లేఖనాలకు మరియు ప్రవక్త వర్తమానానికి విరుద్ధమైనది. క్రీస్తు రాబోవు తరములో మనుష్య కుమారునిగా గాక దావీదు కుమారునిగా పరిపాలిస్తాడు, యేసు తన యొక్క అపొస్తలులకు చెప్పెను వారు ఆయనను రాబోవు తరములో

కూడా వెంబడిస్తారని అయితే సంఘము నూతన జన్మ ద్వారా ఎన్నుకొనబడిన ఒక ప్రత్యేకమైన తరమైయున్నది (1 పేతురు 2:9) జాక్సన్ యొక్క వేదాంతము మరియు గాన్ యొక్క వేదాంతము కూడా వేదాంత పండితుల వలె గుడ్డిగానున్నది (మత్తయి 19 :28).

**ప్రవక్త మాట :** "ఒక నూతన తరము రాబోవుచున్నది అది నూతన జన్మ, తిరిగి జన్మ ద్వారా" (మృగము యొక్క

ముద్ర 54 - 0513).

✶ <u>భిన్నమైన బోధ నెం:484:</u> **మత్తయి 24:27 ఈ లేఖనము ఎత్తబాటు గూర్చి చెప్పుట లేదు. ఎందుకనగా ఎత్తబాటు అనునది దీనికి ముందుగానే జరిగిపోయినది. ప్రకటన 19లో మనము చూస్తున్నట్లుగా ఇది ఒక బహిరంగ దృశ్య రాకడ.**

✶ **<u>E.O.D.H జవాబు :</u>** యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడ దృశ్యమైన రాకడ అయితే (Elder Jackson) ప్రభువు యొక్క రెండవ రాకడకు సంబంధించిన ఆ లేఖనాన్ని తప్పుడు స్థానములో ఉంచారు. ఎందుకనగా యేసు క్రీస్తు యొక్క మూడవ రాకడ మనుష్యకుమారునిగా గాక దావీదు కుమారునిగా యూదుల కొరకు వస్తాడు.

✶ <u>భిన్నమైన బోధ నెం : 485 :</u> **మనము ఈ భౌతికమైన శరీరాలతో ఉన్నంతకాలం ఆయన యొక్క క్రొత్త పేరును తెలుసుకొనలేము అయితే మన శరీరములు మార్పు చెందిన మీదటే ఆయన యొక్క కొత్త పేరును తెలుసుకొంటాము.**

✶ **<u>E.O.D.H జవాబు:</u>** ఈ తప్పుడు బోధ ప్రవక్త చెప్పినదానికి ఎంత విరుద్ధముగా నున్నదో మీరే ఆలోచించండి

**<u>ప్రవక్త మాట :</u>** "ఆయన ఆ యొక్క క్రొత్త పేరును పొందుకొన్నాడు.... ఆ మర్మాన్ని గమనించండి ఆయన స్వారీ చేసుకుంటూ వస్తున్నాడు. ఈ సంఘమును మార్చుటకు ఏదో ఒకటి అవసరమై యున్నది. మీకు తెలుసా... గమనించండి, ఆయనకు తప్ప మరి ఎవనికిని అది తెలియదు " (మొదటి ముద్ర 63 - 0318).

✶ <u>భిన్నమైన బోధ నెం : 486 :</u> **ఏడవ ముద్ర యేసు కృపా సింహాసనమును (బలిపీఠమును) విడిచిపెట్టుటకు సంబంధించినది. ఎందుకనగా ఆయన భూమికి అందరికీ కనిపించునట్లుగా వచ్చుటకు ముందుగానే ఆయన దానిని విడిచిపెట్టవలసియున్నాడు.**

✶ **<u>E.O.D.H జవాబు:</u>** పైన చెప్పబడినది కూడా భిన్నాభిప్రాయమే. ఎందుకనగా ఏడవ ముద్ర ఏడు ఉరుములు అనునవి క్రీస్తు కృపా సింహాసనమును (బలిపీఠమును) విడిచిపెట్టు ముందుగానే బయలుపరచబడవలసియున్నవి. ఎందుకనగా ఆ ఉరుములు వధువుకు ఎత్తబడే విశ్వాసమును మరియు ఎత్తబడే కృపను ఇస్తాయి. అట్టి మహాకృపను పొందుకొనుటకు బలపీఠము మీద రక్తము తప్పక ఉండవలసియ్నుది మరియు దేవుని ఎన్నికలో నున్న చివరి వ్యక్తి కూడా పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడే వరకూ అచ్చట రక్తము ఉండవలసియున్నది.

✶ <u>భిన్నమైన బోధ నె.487:</u> **మహా గొప్ప శ్రమకాలములో వధింపబడు పరిశుద్ధులు మరియు ప్రతీ యుగములోనూ ఉన్న నీతిగల పరిశుద్ధులు అనగా ఎవరైతే ఎత్తబాటులో వెళ్ళలేదో వారంతా వెయ్యేండ్ల రాజ్యములోనికి వెళుృటకు లేపబడుదురు. ఇది మొదటి పునరుత్థానమునకు చేర్చబడునట్టిది. అయితే కేవలం దుష్టులు మాత్రమే సమాధులలో నిద్రిస్తూ రెండవ పునరుత్థానమునకు మరియు కడవరి తీర్పునకు భద్రపరచబడియున్నారు.**

**<u>✶ E.O.D.H జవాబు:</u>** ఇది దేవుని వాక్యమునకు మరియు అంత్యకాల వర్తమానమునకు బేధముగా నున్నది. ఎందుకనగా శ్రమల కాలం గుండా పరిశుద్ధులు యొక్క పునరుత్థానము జరుగదు. మరియు బుద్ధిలేని కన్యకలు మాత్రమే వెయ్యి సంవత్సరములు పరిపాలన గతించిన పిమ్మట లేపబడుదురు. " మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులు" (ప్రకటన 20)

**<u>ప్రవక్త మాట :</u>** "ఎవరైతే మంచి ప్రజలో వారు మాత్రమే కాదు గానీ, వారు మొదటి పునరుత్థానములో తప్పిపోయెదరు. పరిశుద్ధ గ్రంధము చెప్పుచున్నదేమనగా, ఆ వెయ్యి సంవత్సరములు గడుచువరకు కడమమృతులు బ్రతుకలేదని. అది నిజమేనా? వారు ఎవరనగా గొర్రెపిల్ల జీవ గ్రంధములో వారి పేర్లను కలిగి ఉండి పరిశుద్ధాత్మ బాప్తిస్మమును తృణీకరించినవారు. అయితే ఎన్నిక చేయబడినవారు ఆ కాలంలో వెళ్ళెదరు. ఎన్నికచేయబడినవారు మాత్రము వెయ్యేండ్ల రాజ్యములోనికి ప్రవేశించుదురు. (75-102).

**<u>ముగింపు :</u>** మా యొక్క ఈ గ్రంధములో అనేకులైన ఈ (అబద్ధపు) అపొస్తులుల యొక్క భిన్న సిద్ధాంతములను మరియు మా ప్రతిస్పందన వివరణను స్థలము చాలనందున ఇప్పుడు ప్రచురించలేకపోవుచున్నాము గానీ మా రాబోవు ప్రచురణలలో సాధ్యమైనంతవరకు (తరువాత భాగములో) ముద్రించెదము. అయితే మేము జాక్సన్ సత్యమునకు వ్యతిరేఖముగా వచ్చినచో అతని యొక్క పోరాటము కొరకు మేము కూడా ఎదురుచూచెదము.

మా ప్రచురణ అయిన E.O.D.H పుస్తకములు 1 నుండి 19 వరకు మేము అనేకమైన ప్రపంచ వ్యాప్తముగా వర్తమానములో నున్న అనేకులైన వర్తమానపు భిన్న బోధకులు మరియు వారి అబద్ధ తప్పుడు సిద్ధాంతాలను ఎదురించి పోరాడి యున్నాము అయితే దీనంతటికీ మా యొక్క ముఖ్య ఉద్దేశ్యము మరియు లక్ష్యము ఏమనగా మేము ఏ ఒక్క వ్యక్తికి వ్యతిరేకము కాదు గానీ వారి యొక్క భిన్న బోధనలకే మేము వ్యతిరేకులము (2 పేతురు 2:1) మరియు మా ఈ బయలు పాటును అంగీకరించి, మారుమనస్సు పొంది సత్యమును స్వీకరించెదరని ఆశిస్తున్నాము. దేవుడు మిమ్ములను దీవించును గాక! ఆమేన్!.................. **క్రీస్తు నందు మీ దాసుడు........ డాల్టన్ బ్రూస్.**

★★★★★★

**<u>గమనిక :</u>** 1) అబద్ధపు అపోస్తలుడుగా ప్రకటించుకున్నటువంటి **జూనియర్ జాక్సన్** మరియు అతని అబద్ధపు ఉరుముల అనుచరుడైన **ఒమొబొరియొవొ (ఆఫ్రికా)** ను గూర్చి మోసపోకుడి. ఎందుకనగా మోషే తరవాత రాబోవు యెహోషువాను నేనే అని జాక్సన్ ప్రకటించుకొన్నాడు అయితే నా తర్వాత రాబోవు యెహోషువ ఇతడే అని మన దేవుని ప్రవక్త విలియం బ్రానహాం గారు తన వర్తమానములన్నింటిలో ఎచ్చటనూ చెప్పలేదు మరియు పలాన వ్యక్తి అనే పేరును కూడా ప్రవక్త గారు ఎన్నడునూ చెప్పలేదు సరికదా జాక్సన్ను వాక్యముతో నీవు నిలచి ఉండు అని గద్దించాడు. ఎందుకు ?

**<u>గమనిక :</u>** 2) జాక్సన్ యొక్క అనుచరుడైన నైజీరియా, ఆఫ్రికాకు చెందిన ఆమోసు ఒమొబొరియొవొ తన గురువుగారైన జాక్సన్ను వెంబడిస్తూ **ఏడు ఉరుములలో తానే మొదటి ఉరుము అని ప్రకటించుకొనుచున్నాడు** మరియు మిగతా ఆరు ఉరుములు ఆరుగురు మనుష్యులుగా త్వరలోబయలుపరచబడతారని.... వర్తమానములో ఆఫ్రికాలోను, భారత దేశంలోనూ మరియు సర్వ ప్రపంచంలోనూ ఏడు ఉరుములే ఏడుగురు మనుష్యులు అని మన దేవుని ప్రవక్త ఏడు ముద్రల ప్రత్యక్షత గ్రంధములో గానీ లేక తన ఇతర వర్తమానాలన్నింటిలో గానీ ఎచ్చటనూ చెప్పలేదు కావున ఒమొబొరియొవొ అను ఇతడు ఒక అబద్ధపు ఉరుముల బోధకుడు.

**<u>గమనిక :</u>** 3) ప్రవక్త విలియం బ్రానహాం గారు తెల్ల జాతి వ్యక్తి అనగా యాపెతు సంతానానికి చెందిన వ్యక్తి కావున అమెరికా తెల్లజాతీయుడైన జూనియర్ జాక్సన్కు అనగా యాపెతు సంతానానికి తన వర్తమానమును ప్రవక్త బ్రానహాం గారు అప్పగించి పిమ్మట అది నల్లజాతికి చెందిన హాము సంతతి వాడైన ఆఫ్రికాలో గల ఒమొబొరియొవొకు జాక్సన్ విడిచిపెట్టిన వర్తమాన కొనసాగింపును కొనసాగించవలసినదిగా చెప్పుకొనుచున్న వీరి భిన్నమైన బోధనలకు సమస్త

పరిశుద్ధ గ్రంథము నుండి గానీ మరియు సమస్త దేవుని ప్రవక్త వర్తమానముల నుండి గానీ ఏ ఒక్క ఆదారము కూడా లేదని చదువరులు గమనించగలరు మరియు వారు చెప్పుకొనుచున్నట్లుగా ఇది వారి యొక్క కొత్త ప్రత్యక్షతగా చెప్పుకొనుచున్నారు. **అయితే వీరికి వచ్చిన ఈ నూతన ప్రత్యక్షత పాతాళలోకము నుండి, దెయ్యము నుండి, సాతాను నుండి మరియు క్రీస్తు విరోధి నుండి వచ్చినదిగా నేను సమస్త వర్తమాన ప్రపంచమునకు అతి ధైర్యముగా ప్రకటిస్తున్నాను.**

**గమనిక:** 4) యోహాను 21:22 "నేను వచ్చువరకు అతడుండుట నాకిష్టమైతే అది నీకేమి? అను ఈ లేఖనాన్ని తీసుకొని ఒమొబొరియొవొ మరియు అతని శిష్యులు వారి యొక్క స్వంత అనువాదమును ఈ లేఖనానికి జోడిస్తున్నారు. అయితే బైబిలులో నున్న ప్రతి లేఖనమును వివరించుటకు దేవుడు ఏలియా ప్రవక్తను పంపించెను కావున ప్రవక్త బ్రానహాం గారు తన పరిచర్య అంతటిలోనూ మరియు తన వర్తమానములన్నింటిలోనూ **యోహాను యొక్క పరిచర్య (స్వరం) మరలా ఈ చివరి కాలమునకు రాబోతుందని ఎక్కడనూ చెప్పలేదు** సరికదా యేసు క్రీస్తు కూడ తాను రెండవ రాకడలో మరలా వచ్చువరకు యోహాను లేక అతని ఆత్మ కలిగిన వేరొక వ్యక్తి ఉండవలసిన అవసరమున్నది అని ఎన్నడునూ చెప్పలేదు గాని అది అచ్చుట గల ప్రజలలో ప్రచురమాయెను అనగా అచ్చుట ప్రజలు చేసిన భిన్నమైన బోధ ఇది. కావున దీనిని మేము నాశనకరమైన ఒక భిన్న బోధగా పేర్కొనుచున్నాము మరియు ఇట్టి వాటిని ప్రకటించు వారు పది ఇంచీల దళసరిగల (అనువాదపు) అడ్డుగజాల లోపటనున్నారు మరియ వీరి నేత్రముల పైన ఆత్మ సంబంధమైన భిన్న అనువాదములు అనే కేన్సర్ ఉన్నది.

**గమనిక**: 5) సహో ॥బ్రానహాం గారు తెల్లజాతి వ్యక్తి గనుక తన తరువాత తన వర్తమానమును కొనసాగించుటకు నల్లజాతి వారికే ఈ నా వర్తమానము వెళ్లిపోతుంది అని తన వర్తమానాలలో ఎన్నడనూ చెప్పలేదు అయితే ఆయన జాతి అని మాట్లాడెను కానీ ప్రత్యేకమైన పలాన జాతీ అని Particular Race అని ఎన్నడూ చెప్పలేదు గానీ అది మా యొక్క నల్లవారైన ఆఫ్రికా జాతిని గుర్చియే ప్రవక్త మాట్లాడాడు అని చెప్పుకొనుచున్న వీరు భిన్నమైన బోధకులు మరియు అబద్ధపు వర్తమాన బోధకులు. ప్రపంచ వ్యాప్తంగా వీరందరినీ నేను అతి ధైర్యముగా సవాలు చేస్తున్నాను ఈ నా గమనికలు చదివిన పిమ్మట ప్రశ్నించుటకైనను, విమర్శించుటకైనను మీరు స్వేచ్ఛగా నా యొక్క ఇ-మెయిల్ , ఫ్యాక్స్ లేదా ఈ క్రింది నా చిరునామాను సంప్రదించగలరు:

**ఇట్లు క్రీస్తు నందు మీ సేవకుడు.... పాస్టర్ డాల్టన్ బ్రూస్**

Pastor. DALTON BRUCE
Bethel (The House of God), Calcutta Road No. 3
P.o. Box 238,
Freeport, Trinidad, West Indies,
Fax :1868 636 0454 / Tel: + 1868 679 3281
E mail : mountainspring_@hotmail.com (or) shalom10@tstt.net.tt.
Website : www.bethelthehouseofgod.net

..........................

## <u>ప్రత్యేక గమనిక</u>

★ **భారతదేశములో గల బొంబాయికి చెందిన మిస్టర్ "స్టీఫెన్ సామ్యూల్ షిండేను" గూర్చి జాగ్రత్తగా ఉండుడి.**

Mr. Shinde భారతదేశములో గల మా యొక్క పరిచర్య అయిన E.O.D.H ను మరియు మా యొక్క E.O.D.H సంపాదకులును గూర్చి అనేకమైన అబద్ధాలు ప్రచారము చేస్తున్నాడు. మరియు మేము షిండే అను ఇతని యొక్క సహాయమును అనగా మా డిస్ట్రిబ్యూటర్‌గా బొంబాయి పట్టణములో ఇతని సేవను మేము అర్థించినట్లుగాను, మరియు ఇతడు మా విన్నపాన్ని తృణీకరించినట్లుగా భారతదేశములో మా గురించి ప్రచారము చేసుకుంటున్నాడు.

అయితే E.O.D.H దృఢముగా Mr. Shinde ను తృణీకరించుచున్నది. మరియు మా గూర్చి అతడు చెప్పుకొనుచున్నదంతయు అబద్ధం ఎందుకనగా అతడెవరో మాకు తెలియదు, అతనిని మేమెన్నడునూ చూడలేదు మరియు అతని నుండి మేమెన్నడూ వినలేదు. మేము ఏ సమయములో కూడా అతనితో వ్యవహరించలేదు. అతని సేవలు మాకు అవసరమైనదిగా మేమెన్నడూ కోరలేదు మరియు అతడు మాకు అవసరము లేదుకూడా. కావున షిండే అను ఇతడు ఒక అబద్ధికుడు కావున భారతదేశములో గల వర్తమాన విశ్వాసులందరూ ఈయన విషయమై జాగ్రత్తగా ఉండుడి.

ఇతనిని గూర్చి భారతదేశము నుండి మాకు వచ్చిన అనేకమైన వార్తలు ఏవనగా ఇతడు గతములో అమెరికా దేశములో గల పాస్టర్ Coleman కు ఒక ఏజెంట్ మరియు ఇతనికి కెనడా దేశములో గల EddyByscal తో కూడా సంబంధాలు ఉన్నవి ఇదియును గాక ఇతడు U.S.A దేశమును చాలా సార్లు సందర్శించాడు పిమ్మట వారితో ఇతనికి సంబంధాలు డబ్బు విషయములో గొడవలు వచ్చి తెగిపోయావి.

Mr. Shinde ధన వ్యామోహము గల ఒక మోసగాడు (నయవంచకుడు) మరియు ఇతడు నీకోలాయితులు యొక్క ఆత్మను కలిగియున్నాడు. అమెరికాలో గల అనేక అబద్ధ, భిన్నమైన బోధకులతో ఇతనికి వ్యవహారాలున్నవి. ఇతడు వారి సంఘములను దర్శిస్తాడు మరియు అక్కడ సేవకుల నుండి డబ్బును దండుకొంటాడు మరియు కొంత కాలము క్రితం ఈయన ముంబాయిలో సంఘ ఆరాధన కొరకు ఒక పెద్ద భవనమును కొన్నాడు అయితే అతి చాలా డబ్బుతో కూడిన విలువైన భవనం.

షిండే అను ఇతడు అనేక మంది భిన్నబోధకులకు భారతదేశంలో ఒక ఆశ్రయముగానున్నాడు. అందులో ఒక వ్యక్తి వెస్టిండీస్ నందు గల ట్రినిడాడ్‌కు చెందిన Mr.Allen Furlong. ఇతని యొక్క సంఘము రెండుగా చీలిపోయినది. సంఘములో సగానికి, సగం మంది ఇతని యొక్క సంఘాన్ని విడిచిపెట్టారు ఎందుకనగా Mr. Shinde ఆ సంఘము యొక్క దశమ భాగములు మరియు కానుకల విషయములో తప్పుగా వ్యవహారించాడు.

..................................

## ప్రభురాత్రి సంస్కారమును గూర్చి ప్రశ్నలు మరియు జవాబులు

**★ ప్రశ్న : ప్రభురాత్రి సంస్కారమును ఏ సమయములో ఆచరించుట వాక్యానుసారము ?**

★ **E.O.D.H జవాబు:** మా ప్రచురణ అయిన E.O.D.H బుక్ నెం: 10లో మేము పేజి 345 లో ప్రచురించిన దానిని కొంత మంది ప్రశ్నిస్తూ మాకు లేఖలు వ్రాశారు. అదేమనగా ప్రభురాత్రి సంస్కార ఆరాధనను మధ్యాహ్న సమయానికే ఎలా ప్రారంభిస్తారు అని? నేను గతములో చెప్పిన మా మాటలను ఇప్పుడు చెప్పుచూ తరవాత దీనిని గూర్చి వివరించబోవుచున్నాను "అమెరికా దేశములో గల మేము గ్రేస్ కవనెంట్ చర్చ్‌లో నెలకు ఒకసారి మేము ఆచరించెదము.

దానిని మేము మధ్యాహ్న సమయములో గానీ లేక సాయంకాల సమయములో గాని ప్రారంభిస్తాము ".

ఎందుకనగా సహో॥బ్రానహాం గారు తన యొక్క సంస్కార ఆరాధనను సాయంకాల వేళలో ప్రారంభించేవారు మరియు బ్రానహాం గుడారములో ఈ ఆచారము మాసమునకు ఒకసారి చేసేవారు. కావున అమెరికాలో గల గ్రేస్ కవనెంట్ సంఘములో మేమునూ అదే రీతిగా మధ్యాహ్నము లేక సాయంకాల వేళలో ప్రారంభిస్తాము.

మార్కు 12:13 - "వారు మాటలలో ఆయనను చిక్కుపరచవలెనని, పరిసయ్యులను హేరోదీయులను కొందరిని ఆయన యొద్దకు పంపిరి".

లూకా 20:20 - "వారాయనను కనిపెట్టుచు, అధిపతి వశమునకును అధికారమునకును ఆయనను అప్పగించుటకై ఆయన మాటల యందు తప్పుపట్టవలెనని, తాము నీతిమంతులని అనిపించుకొను వేగుల వారిని ఆయన యొద్దకు పంపిరి."

మత్తయి 22:15 - "అప్పుడు పరిసయ్యులు వెళ్లి, మాటలలో ఆయనను చిక్కుపరచవలెనని ఆలోచన చేయుచు".... ఆ కాలములో శాస్త్రులు, పరిసయ్యులు, హేరోదీయులు యేసును వింబడించారు ఎందుకనగా ఆయనను మాటలలో పట్టుకొనుటకు మరియు ఆయనకు వల పన్నుటకు వారు కపటమైన ప్రశ్నలు కూడా అడిగారు. అయితే ఇట్టి వారికి చెవులున్నవి గానీ వారు వినలేరు ఎందుకనగా వారి అవగాహనంతా అంధకారముతో నున్నది.

అదేరీతిగా మేము మా గత పుస్తకములో చెప్పిన మా మాటను అనగా "లేక సాయంకాలము"అనే మాటను విడిచిపెట్టి మధ్యాహ్నము Afternoon అనే మాటను మాత్రమే వారు తీసుకున్నారు అయితే అచ్చట మేము చెప్పిన భావమును వాక్యానుసారముగా తీసుకొని గ్రహించుట వారికి క్లిష్టమైనది.

గమనించండి The Term Afternoon (మధ్యాహ్నము అనే పదం) కొన్ని సందర్భాలలో సాయంకాలమునకు for evening కు వాడవచ్చును. అనగా దీని అర్థము మధ్యాహ్నము గతించిన పిమ్మట అని, అంతే గానీ మధ్య పగలు Midday అని మాత్రము కాదు కావున అమెరికాలో గల G.C.C సంఘముతో సహవాసము గల మేము (వెస్టిండీస్‌లో గల ట్రినిడాడ్ నందు ) కూడా సాయంకాలమున లేక రాత్రి సమయములోనే ఆచరిస్తాము. అయితే కొన్ని సార్లు వాతావరణ సమస్యల వలన ఒక ఘడియ లేక రెండు గంటలు వెనుకకు వెళ్ళవచ్చును. ఎందుకనగా వాతావరణము వలన సంస్కార ఆరాధనను కేన్సల్ చేసే కన్నా ఒక ఘడియ ఆలస్యముగా ప్రారంభించుట తప్పులేదు కదా.

గమనించండి, ప్రభురాత్రి సంస్కార ఆరాధనను ఖచ్చితముగా సూర్యాస్తమయము తరువాత లేక రాత్రినే ప్రారంభించాలని ఏ విధమైన లేఖనము కూడా మనకు లేదు (అనగా ఎన్ని గంటలకు ప్రారంభించాలి అనే దానికి లేఖనము లేదని అర్థం) అయితే సంస్కారం అనేటటువంటి ప్రభువు యొక్క మరణాన్ని జ్ఞాపకము చేసికొనుటకు దీనిని మనము చేయవలసియున్నాము (1 వ కొరింథీ 11) అయితే సమయము విషయములో సంస్కారము ఖచ్చితముగా రాత్రినే ప్రారంభించాలి అనువారికి మేము ఒక ప్రశ్న అడుగుచున్నాము. మన ప్రభువు శిలువ మీద మరణించిన సమయము ఎన్ని గంటలకు? ఖచ్చితముగా రాత్రి కాదు కదా!

1 కొరింథీ 11వ అధ్యాయమును ఉపయోగించి వారు రాత్రి అనే దానిని చూపించవచ్చును అయితే గమనించండి అది ప్రభువు మరణించుటకు ముందుగా ఆచరింపబడిన విషయమును పౌలుగారు గుర్తు చేస్తున్నారు. అయితే ప్రభువు మరణము తరువాత రాత్రి ఇన్ని గంటలకు మాత్రమే దానిని ప్రారంభించవలెనని క్రైస్తవ సంఘమును ఎవరూ ఎన్నడూ కట్టడి చేయలేదు.

వారు పస్కాకు మాదిరి చూపినచో అప్పుడు వారు పాత నిబంధన ఆచారమును అనగా పస్కా అర్ధరాత్రిన ఆచరించినట్లు ఆచరించవలసియున్నారు. ఎందుకనగా ఆ మరణ దూత అర్ధరాత్రి వేళలో వచ్చినపుడు అది రక్తపు గురుతును చూచి ఇశ్రాయేలీయులను దాటి పోయెను.

కావున సంఘము ఇట్టి రకమైన చట్టమును విడిచి, ఛాయలు మాదిరులకు బదులుగా వాక్యపు ఆజ్ఞలోనికి వెళ్ళవలసి యున్నది. ఉదాహరణకి సంఘము పెంతుకొస్తు దినమున ఆ గురుతును పొందుకున్నప్పుడు వారు బాషలతో మాట్లాడారు. అయితే నేటి పెంతుకొస్తు సంఘ శాఖవారు ఆనాడు వారు భాషలతో మాట్లాడారు గనుక ఈనాడు దానికి మాదిరిగా నీవునూ బాషలతో మాట్లాడితేనే గానీ నీకు పరిశుద్ధాత్మ లేదు అనే చట్టమును తీసుకువచ్చిరి.

కావున నేను నమ్ముచున్నదేమనగా సాయంకాల వేళకావచ్చు లేక రాత్రి వేళ కావచ్చు ప్రభు సంస్కారం తీసుకొనుటకు ఏదైననూ సరైనదే ఎందుకనగా మన ప్రభువు సాయంకాల వేళలో అనగా మధ్యాహ్నము గతించిన తరువాత మరణించిరి గనుక. అయితే ఎవరైననూ మేము సూర్యాస్తమయము తరువాత లేక అర్ధరాత్రినే ఖచ్చితముగా ఆరాధిస్తాము అని చెప్పినచో దానితో నాకు అభ్యంతరము ఏమియును లేదు. మేము కూడా చాలా సార్లు అలా ఆచరించాము అయితే దానిని ఒక మూఢత్వముతో చెప్పుచూ సంఘమును బంధించి అట్టి ఆజ్ఞను జారీ చేయుట మంచిది కాదు ఎందుకనగా అపొస్తలులు ఎవరునూ అలా చెప్పలేదు. దేవుడు మిమ్ములను దీవించునుగాక ఆమేన్ !

**.......మీ యొక్క దీన దాసుడు - పాస్టర్: డాల్టన్ బ్రూస్.**

*తెలుగులోనికి అనువదించిన వారు :*
**పాస్టర్ : జాషువా ఎబినేజర్**
**ప్రభువైన యేసు క్రీస్తు సంఘం**
**ప్రసాద్ నగర్ కాలనీ, పాతబొబ్బిలి (పోస్టు)**
**విజయనగరం (జిల్లా) పిన్ :535 573**
**సెల్ : 9494238357** & **9848229505**
**ఇ-మెయిల్:** joshua_ebenezer777@yahoo.com